# సిపిఐ(ఎం-ఎల్) పశ్చిమబెంగాల్ రాష్ట్రకమిటి సభ్యుడు
# కామ్రేడ్ అశిష్‌మజుందార్‌కు జోహార్లు

**17-10-21**న కామ్రేడ్ మజుందార్ తీవ్ర గుండెపోటుతో కనుమూశారు. 1968 మొదలుకొని, కడదాకా విప్లవోద్యమంలో ఆయన చురుగ్గా వున్నారు. మరణించే నాటికి ఆయన పశ్చిమబెంగాల్ సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్రకమిటి సభ్యులుగా వున్నారు. 1971 ఆగస్టులో ఆయన, నాటి సిపిఐ(ఎం-ఎల్) పశ్చిమబెంగాల్-బీహార్ సరిహద్దు ప్రాంతీయ కమిటీలో సభ్యులుగా కృషిచేశారు.

తదనంతరం ఆయన కా॥ కానుసన్యాల్ నాయకత్వంలోని పార్టీలో చేరి, క్రమంలో సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటి సభ్యుడయ్యారు. గత 3 సం॥లుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నారు. ఈ స్థితిలోనూ ఆయన తను చేయగలిగిన తోడ్పాటును పార్టీకి అందిస్తూ వచ్చారు.

కామ్రేడ్ అశిష్ మజుందార్‌కు అరుణారుణ జోహార్లు

**అలోక్‌ముఖర్జీ**
**సిఇసిఎమ్**
**కేంద్రకమిటి, సిపిఐ(ఎం-ఎల్)**